

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

కరెంట్ లేని కాలం నుంచి ఇంట్లోనే కరెంట్ ఉత్పత్తి చేసుకునే పరిస్థితి వచ్చింది. మారుతున్న సాంకేతికతను యువత అందిపుచ్చుకోవాలి. నేటి యువతకు వివేకానందుడు ఆదర్శం. వైసీపీ పాలనలో పెట్టుబడులు లేవు.. పరిశ్రమలు లేవు. ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు లేవు. మన యువత ఉపాధి కోసం వేరే ప్రాంతాలకు వలస పోవడం బాధాకరం. - నారా చంద్రబాబునాయుడు

అర్చకుడిపై దాడి..
**హేయం, రాక్షసం**
- చంద్రబాబు
9

కుప్పంలో చంద్రబాబు ఇంటింటి ప్రచారం
8

వెంకన్న ఆస్తుల
**భారీ దోపిడీ** 11
- విజయకుమార్

## 60 రోజుల్లోనే
# మెగా డీఎస్సీ
### యువతకు చంద్రబాబు హామీ



- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు
- ఉద్యోగం వచ్చేవరకూ నెలకు రూ.3 వేల భృతి
- మరింత మెరుగైన విధంగా వాలంటీర్లను కొనసాగిస్తాం
- వైసీపీ మళ్లీ వస్తే మీ సొంత ఆస్తులపైనా హక్కులుండవు
- యువశక్తిని నిర్వీర్యం చేసి... సర్వనాశనం చేసిన దుర్మార్గుడు జగన్
- యువత జీవితాన్ని చీకటిమయం చేసిన జగన్‌ను ఇంటికి పంపాలి
- వైసీపీని భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి భవిష్యత్
- ద్రవిడ యూనివర్సిటీ ప్రక్షాళన, అన్ని కోర్సులు అందుబాటులోకి

2

# ప్రజాగళం X దోపిడిగళం





- చంద్రబాబు, జగన్‌రెడ్డి ప్రజల మధ్యకు నేటి నుండి
- ప్రజాగళం సభలు 160, బస్సుయాత్ర స్టాప్‌లు 21
- ప్రజలకు చెప్పుకునే చరిత్రతో భవితకు భరోసా ఇవ్వగల చంద్రబాబు
- చెప్పుకోలేని గతం, వర్తమానాల జగన్‌రెడ్డి
- హీటెక్కనున్న ఎన్నికల ప్రచారం
- యాత్రల సమయంలో మేనిఫెస్టోల విడుదల

4

70 కౌంట్‌డౌన్ **కామెంట్రీ**



మేమంతా సిద్ధమంటూ -లక్షలాది అబద్ధాలు జనంమీద కుమ్మరించడానికి జలగన్న బయలుదేరాడు. దారిమధ్యలో ప్రజలు, మేధావులను కలిసి.. ప్రభుత్వాన్ని ఎలా నడపాలో ఉచిత సలహాలు, సూచనలను తీసుకుంటాడట.

'మేమంతా సిద్ధ'మంటు
బయలెల్లెను జలగన్నా..!
అబద్ధాలు వల్లింపగ
తగ్గడులే.. వినమన్నా!!

రారండోయ్ మేధావులు
జ.మో.రెతో భేటీలట!
పాలనపై మెళకువలను
చెప్పంగనె వినునంట!!

వేసెనుగా భలే స్కీము
వైసీపీ భజన టీము!
మన వేలితో మన కన్నే
కుళ్లబొడుచు కుతంత్రము!!

నమ్మమంటె నమ్మరుగా
మునిగివున్న బడుగు జనం!
మురిపించీ ముంచుటకు
వాళ్లెపుడో.. సర్వసిద్ధం!!

# కష్టంలో తోడుంటాం

- కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శ
- ఏలూరు జిల్లాలో 'నిజం గెలవాలి'
- ఐదు కుటుంబాలకు పరామర్శ
- రూ.3 లక్షల చొప్పున ఆర్థికసాయం పత్రాలు అందజేత

5



## ఏడాదిలో హంద్రీనీవా నీళ్లు

కుప్పం ప్రజలకు చంద్రబాబు హామీ
6

జగన్‌రెడ్డి హామీలు - ముఖ్యమంత్రి మోసాలు
**కర్నూల్ జిల్లాకు పంగనామాలు**
10

వాలంటీర్లపై బొజ్జల సుధీర్‌రెడ్డి
**వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతం**
- అచ్చెన్నాయుడు
9

## అర్చక సోదరులపై వైసీపీ దాడి దుర్మార్గం
- లోకేష్
9

టీడీపీ నేతపై గన్ ఎత్తిన
**సీఐ చిన్న మల్లయ్యను సస్పెండ్ చేయాలి**
- నారా లోకేష్ డిమాండ్
4

రామరామ.. శివునిపైనే కాలెత్తిన
# వైసీపీ రాక్షసుడు

- కాకినాడ ఆలయ అర్చకుడిని తన్నిన వైసీపీ నేత
- రాష్ట్ర వ్యాప్తంగా రగిలిపోతున్న బ్రాహ్మణ సమాజం
- దేవాలయాలపై చిన్నచూపు.. విగ్రహాల విధ్వంసం
- యథా నాయకా.. తథా అనుచరులంటున్న ప్రజలు
- టీడీపీ నేత ఆనంద్ సూర్య ఆగ్రహం



9

చైతన్యరథం

# 60 రోజుల్లోనే మెగా డీఎస్సీ

## యువతకు చంద్రబాబు హామీ

- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు
- ఉద్యోగం వచ్చేవరకూ నెలకు రూ.3 వేల భృతి
- మరింత మెరుగైన విధంగా వాలంటీర్లను కొనసాగిస్తాం
- వైసీపీ మళ్లీ వస్తే మీ సొంత ఆస్తులపైనా హక్కులుండవు
- యువశక్తిని నిర్వీర్యం చేసి... సర్వనాశనం చేసిన దుర్మార్గుడు జగన్
- యువత జీవితాన్ని చీకటిమయం చేసిన జగన్‌ను ఇంటికి పంపాలి
- వైసీపీని భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి భవిష్యత్
- ద్రవిడ యూనివర్సిటీ ప్రక్షాళన, అన్ని కోర్సులు అందుబాటులోకి



కుప్పం(చైతన్యరథం): అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించారు. కుప్పం పర్యటనలో ఉన్న చంద్రబాబు మంగళవారం యువతతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నేడు పెట్టుబడులు లేవు, ఉద్యోగాలు లేవు.. యువత నిరాశతో ఇతర రాష్ట్రాలు, దేశాలకు వలస వెళ్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎలాంటి అవకాశాలు లేవు. మీ జీవితాలను చీకటి మయంచేసిన జలగను ఇంటికి పంపాలి. మోసం చేయడంలో జగన్ దిట్ట. ఏటా జాబ్ కేలండర్ ఇస్తానన్నాడు... ఐదేళ్లు అయింది ఒక్క జాబ్ కేలండర్ అయినా వచ్చిందా? ప్రతి సంవత్సరం డీఎస్సీ నోటిఫికేషన్ అని మోసం చేశాడు. పోతూ పోతూ అధికారం చివరి రోజుల్లో దగా డీఎస్సీ వేశాడని చంద్రబాబు ధ్వజమెత్తారు. ఇప్పుడు ప్రకటించిన డీఎస్సీని కొనసాగిస్తే ఈ దుర్మార్గులు మళ్లీ వ్యవస్థలను మేనేజ్ చేసివారికి అనుకూలమైన వారిని నియమించు కునే ప్రమాదం ఉంటుంది...ఎన్నికల కమిషన్ కూడా దీనిపై నిర్ణయం తీసుకోవాలి. ఎన్డీఏ ప్రభుత్వం రాగానే 60 రోజుల్లోనే మెగా డీఎస్సీ ఫైలుపై సంతకం పెడతాం. ద్రవిడ యూనివర్సిటీని ప్రక్షాళన చేసి అన్ని కోర్సులను ప్రవేశపెడతాం. కుప్పంను నాలెడ్జ్ హబ్ గా తయారు చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

### వాలంటీర్లకు మెరుగైన జీవితం

వైసీపీ నమ్ముకుంది రౌడీయిజాన్నే. వాలంటీర్లకు టీడీపీ వ్యతిరేకం కాదు...ఇంజనీరింగ్ చేసినవాళ్లు కూడా వాలంటీర్లుగా చేస్తున్నారు. వైసీపీ నేతలు చేయించే తప్పుడు పనులతో వాలంటీర్లు జైలుకు వెళ్లొద్దు. వాలంటీర్లు కూడా సమాజంలో భాగమే... వారిని కొనసాగించి మెరుగైన జీవితాన్ని అందిస్తాం. ఉద్యోగులకు జీతాలు ప్రజలు కట్టే పన్నుల నుండే వస్తాయి...రాజకీయ కార్యక్రమాల్లో ఉద్యోగులు జోక్యం చేసుకోకూడదని చంద్రబాబు హితవు పలికారు.

### నేను పనిచేసేది యువత కోసమే

ఇక్కడి యువత ఉత్సాహం చూస్తుంటే తనకు మళ్లీ పాతరోజులు గుర్తొస్తున్నాయన్నారు. విద్యార్థి రాజకీయాల నుండి ప్రజాక్షేత్రంలోకి వచ్చిన నేను మిమ్మల్ని చూసి గర్వపడుతున్నా. యువతను ఎప్పుడు చూసినా నాకు ఉత్సాహం వస్తుంది. నేను ఆధారపడింది యువశక్తి పైనే... పని చేసింది... చేసేది యువత కోసమే. ఎక్కడైతే యువత సమర్థవంతంగా ఉంటుందో అక్కడ విజయం ఉంటుంది. ఏ వ్యక్తి అయినా పుట్టుకతో చిన్న వ్యక్తిగానే పుడతాడు... మహాత్మగాంధీ, అంబేద్కర్, ఎన్టీఆర్ సామాన్య కుటుంబంలో పుట్టిన వారే. నేను కూడా చిన్న రైతు కుటుంబంలో పుట్టాను. నా చిన్న తనంలో లాంతర్లు పెట్టి చదువుకున్నా. ఉక్కు కండరాలు ఉండే యువతను నాకు ఇవ్వండి ప్రపంచాన్ని మారుస్తానని స్వామి వివేకానంద అన్నారు. ఆయన అన్నదాన్ని నేను నిరూపించా. బాగా చదివిస్తే యువత ప్రపంచాన్నే జయిస్తారు. వందల ఎకరాలు, డబ్బులు ఇచ్చినా తెలివిలేని వాడు అయితే పోగొట్టుకుంటాడు. నాడు ఎలక్ట్రానిక్ ఎక్స్ఛేంజ్ పెడతానంటే ఎగతాళి చేశారు... కానీ చేసి చూపించాను. డి రెగ్యులేషన్‌తో టెలీకమ్యునికేషన్ విధానాన్ని తీసుకొచ్చాం. నా తమ్ముళ్ల కోసం జీవితాంతం పని చేస్తా అని చంద్రబాబు అన్నారు.

### వదిలే ప్రసక్తే లేదు

2018లో గ్రూప్ వన్‌కు నేను నోటిఫికేషన్ ఇచ్చాను. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక విధానాలను మార్చి డిజిటల్ మూల్యాంకనం చేపట్టారు. నిరుద్యోగుల పోరాటారు... న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో మాన్యువల్ మూల్యాంకనం చేయించాలని చెప్పింది. కానీ వీళ్ల మనుషులకు ఉద్యోగాలు ఇచ్చుకునేందుకు అందులోనూ అక్రమాలకు పాల్పడ్డారు. కోర్టుకు సైతం తప్పుడు సమాచారం ఇవ్వడంతో కోర్టు వాతలు పెట్టింది. యువత ఎన్నో ఏళ్లు కష్టపడి చదివి పరీక్షలకు వెళ్తే ఈ ప్రభుత్వం పోస్టులు అమ్ముకుని యువత భవిష్యత్‌ను నాశనం చేసింది. జగన్‌ను హెచ్చరిస్తున్నా... యువతను భవిష్యత్తును నాశనం చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని చంద్రబాబు స్పష్టం చేశారు.

### పెట్టుబడులను తరిమేశారు

ఏపీ గతంలో పెట్టుబడులకు చిరునామా. ప్రపంచమంతా నాడు తిరిగి రూ.16 లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చాను.అనంతపురం జిల్లాకు కియామోటార్స్ తెచ్చా.. మనదగ్గర తయారైన కార్లు ప్రపంచమంతా తిరుగుతున్నాయి. నేడు 12లక్షల కియా కార్లు రోడ్ల మీద తిరుగుతున్నాయి. వీళ్లు వచ్చాక జాకీ పరిశ్రమలో వాటా అడిగి తరిమేశారు. అమర్‌రాజా పరిశ్రమను కూడా వేధించి తెలంగాణకు తరిమేశారు.ఈ రాష్ట్రంలో పుట్టిన వ్యక్తులను కూడా పెట్టుబడులు పెట్టనీయడం లేదు. ఐదేళ్లలో రాష్ట్రానికి రూపాయి పెట్టుబడి వచ్చిందా... ఒక్క ఉద్యోగం అయినా వచ్చిందా? కియాకు 650 ఎకరాలు ఇచ్చి వేల ఉద్యోగాలు తెచ్చాం. కానీ వీళ్లు దోపిడీ కోసమే భూములు కేటాయిస్తారు.8వేల ఎకరాల లేపాక్షి భూములను నాలెడ్జ్ హబ్‌కు తీసుకున్నారు. ఇక్కడి ప్రజలకు ఏమైనా ప్రయోజనం దక్కిందా.. వాటిపై ఇప్పుడు జగన్ కన్ను బడింది. 10 వేల కోట్లు విలువ చేసే భూములను రూ.500 కోట్లకు కొట్టేయాలని చూశారు. భూములు కేటాయించి ఉద్యోగాలు నేను ఇస్తే... భూములపైనే స్కాములు చేసిన వ్యక్తి జగన్ అని చంద్రబాబు దుయ్యబట్టారు.

### వైసీపీని భూస్థాపితం చేయాలి

కుప్పం గ్రానైట్ ఎంతో పేరుగాంచింది. 5 ఏళ్లుగా వైసీపీ నేతలు దోచుకుంటున్నారు. కేజీఎఫ్ తరహాలో గ్రానైట్ తవ్వి అమ్మేసుకుంటున్నారు... ఇక్కడే ఇలా జరిగితే ఇక రాష్ట్రంలో పరిస్థితి ఏంటి? గనులు, ఇసుక, బెరైటీస్ లాంటి ఖనిజ సంపదనంతా దోచేశారు. ప్రజల ఆస్తి ప్రజలకే అందాలి. టెక్నాలజీ దుర్మార్గుల చేతుల్లోకి వెళితే ప్రమాదకరం. జగన్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారు. జగన్ ఇంట్లో కూర్చుని ఏమేమి రికార్డులు మార్చాలో వివరాలన్నీ రాసుకున్నారు. ఒంటిమిట్టలో చేనేత వర్గానికి చెందిన సుబ్బారావుకు చెందిన 3 ఎకరాల భూమిని రికార్డులు తారుమారు చేసి లాక్కున్నారు. దీంతో ఆ కుటుంబంలో ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. వైసీపీ మళ్లీ వస్తే మీ ఇంటి మీద కూడా మీకు హక్కులుండవు. యువత ముందుకొచ్చి వైసీపీని భూస్థాపితం చేయాలి. నా మీద కేసుల మీద కేసులు పెట్టాను. నా జీవితంలో భయం అనేది ఎరగలేదు. గాడి తప్పిన పాలనను మళ్లీ గాడిలో పెడతానని చంద్రబాబు స్పష్టం చేశారు.

### 20 లక్షల ఉద్యోగాలు

అధికారంలోకి వచ్చాక యువగళం ద్వారా 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఉద్యోగం వచ్చేదాకా రూ.3 వేల భృతి ఇస్తాం. కుప్పంను బెంగళూరు, కోలార్, కృష్ణగిరితో అనుసంధానం చేస్తాం. ఏ రైలువచ్చినా కుప్పంలో ఆగేలా చేస్తాం.విమానాశ్రయాన్ని కూడా నిర్మిస్తాం... ఇక్కడి నుండే వ్యవసాయ ఉత్పత్తులు విదేశాలకు పంపవచ్చు. పాడి పరిశ్రమను ఇంకా అభివృద్ధి చేస్తాం. 20 అంశాలతో కుప్పం అభివృద్ధికి విజన్ రూపొందిస్తానని చంద్రబాబు చెప్పారు.

### యువత భవిష్యత్‌కు నాదీ భరోసా

జగన్ వేలకోట్లు సంపాదించాలి... ఆయన పక్కను న్న దొంగలు వందల కోట్లు సంపాదించాలి. కానీ యువత మాత్రం ఐదు వేలు జీతం వచ్చే ఉద్యోగంతో సరిపెట్టుకోవాలి. ఇదెక్కడి న్యాయం. సరసమైన ధరలకే జగన్ గంజాయి వదిలాడు. ఎక్కడ చూసినా గంజాయి దొరుకుతుంది. దానికి తోడు జే- బ్రాండ్స్ మద్యం తీసుకొచ్చాడు. అది కూడా చాలదన్నట్లు బ్రెజిల్ నుండి 25వేల కేజీల డ్రగ్స్ విశాఖ పోర్టుకు తీసుకొచ్చారు. మన రాష్ట్రంలోని యువతంతా ఆలోచించాలి... మీ భవిష్యత్తుకు భరోసా ఇచ్చే బాధ్యత నాది. ప్రజలకు వాస్తవాలు చెప్పి వైసీపీని చిత్తుగా ఓడించాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.



### రాష్ట్రం కోసమే పొత్తు

మూడు పార్టీలు కలిశాక కొందరు అనుమాన పడుతున్నారు. ఎన్డీఏలో ఉన్నా, లేకున్నా మైనారిటీలకు న్యాయం చేసింది టీడీపీనే. ఉర్దూను రెండు అధికార భాషగా చేశాం. మైనారిటీ సంక్షేమం కోసం కార్పొరేషన్‌ను ఎన్టీఆర్ ఏర్పాటు చేశారు. నేను కడప, విజయవాడలో హజ్ హౌస్‌లు నిర్మించా. మౌజన్, ఇమామ్ లకు గౌరవ వేతనం ఇచ్చాం. రంజాన్ తోఫా ఇచ్చాం... దుల్హన్ కింద రూ.50 వేలు ఆర్థికసాయం అందించాం. ఈ ప్రభుత్వం ఐదేళ్లలో ముస్లింల కోసం ఒక్కపనైనా చేసిందా. పార్లమెంట్‌లో తెచ్చిన అన్ని పాలసీలకు వైసీపీ ముందుండి మద్దతు తెలిపింది. కానీ మేము రాష్ట్రాన్ని బాగుచేయడానికే పొత్తు పెట్టుకున్నాం. రూ.12 లక్షల కోట్ల అప్పులు చేశాడు అప్పుల అప్పా రావు. వ్యవస్థలను సర్వనాశనం చేశాడు. కేంద్రం సాయం లేకపోతే రాష్ట్ర ముందుకు సాగడం కష్టం అవు తుంది.
రైతుల ఆత్మహత్యలు పెరి గాయి...
అమరావతిని నాశనం చేశారు...
మహిళలపై దారుణాలు పెరిగాయి...
వీటన్నింటినీ సరిచేయడానికే ఎన్డీఏలో చేరాం. సీట్ల కోసం కాదు... రాష్ట్రాన్ని కాపాడటానికి బాధ్యతగా కలిసి ముందుకు వస్తున్నాం. జెండాలు మూడు... కానీ మా అజెండా ఒక్కటే... అది ఏపీని కాపాడుకోవడమే. ప్రజలు గెలవాలి... రాష్ట్రం నిలవాలి.. అప్పుడే యువత భవిష్యత్తు బంగారంఅవుతుందని చంద్రబాబు అన్నారు.

### జగన్‌ను చిత్తుగా ఓడించాలి

ఇప్పటి పరిస్థితుల్లో కరుడుగట్టిన వైసీపీ కార్యకర్తలు కూడా జగన్‌కు ఓటేయరు. 2004లో కొత్తవాడు వస్తే ఇంకా బాగు చేస్తాడని అనుకుని ఓటేశారు... కానీ ఏం జరిగింది.? మళ్లీ 2019లో ఇంకో దుర్మార్గుడు వచ్చి ఒక్క ఛాన్స్ అనడంతో కరిగిపోయారు... గెలిచాక నిజస్వరూపం చూపించి దాడులు, పిడిగుద్దులు గుద్దాడు. డ్రామాల్లో జగన్ నెంబర్ వన్. హంద్రీనీవా నీళ్లు అంటూ సినిమా సెట్టింగ్ వేసి గేటు బెట్టి బురద చేశారు. జగన్ వెళ్లిపోయాక గేటు పీకేశాడు... బురద ఆరి పోయింది. ఇంకో నాటకంతో మళ్లీ కొత్త బిక్షగాడిలా మళ్లీ వస్తాడు. వాళ్లు చేసిన అన్యాయాలు చూసి చిత్తుగా ఓడించాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

మాట తప్పాడు మడమ తిప్పాడు

# హామీలు ఎగ్గొట్టాడు



| | |
|---|---|
| మద్య నిషేదం చేసి ఓట్లడుగుతా | ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో డీఏ |
| కరెంటు ఛార్జీలు తగ్గిస్తా | సీపీయస్ రద్దు |
| 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తా | ఎంతమంది పిల్లలున్నా అమ్మఒడి |
| ఇసుక రేట్లు నియంత్రిస్తా | అన్న క్యాంటీన్లు కొనసాగిస్తా |
| పెట్రోల్, డీజిల్ ధరలు నియంత్రిస్తా | ఇమాం, మౌజన్‌లకు నెలకు రూ.15 వేలు |
| 25 లక్షల ఇళ్లు నిర్మిస్తా | పాస్టర్లకు ఇళ్లు కట్టిస్తా |
| ఎన్ని లక్షలైనా అందర్నీ చదివిస్తా | ఐటీడీఏ పరిధిలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ |
| అంగన్‌వాడీ జీతాలు పెంచుతా | అసైన్డ్ భూములు పరిరక్షిస్తా |
| రైతు భరోసా కుదింపు | పండుగలకు బస్ ఛార్జీలు తగ్గిస్తా |
| కౌలు రైతులకు వడ్డీలేని రుణం | అద్భుతమైన రోడ్లు వేయిస్తా |
| లీటరు పాలకు రూ.4 సబ్సిడీ | బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ |
| ప్రాజెక్టులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి | ప్రతి నియోజకవర్గంలో కోల్డ్ స్టోరేజ్ |
| పోలవరం నిర్వాసితులకు రూ.19 లక్షలు | నగరిలో టెక్స్‌టైల్ పార్క్ |
| వాషింగ్టన్ లాంటి రాజధాని | రూ.4 వేల కోట్లతో ప్రకృతి విపత్తుల నిధి |
| కాంట్రాక్టు ఉద్యోగులు రెగ్యులరైజ్ | టిడ్కో రూ.3 లక్షల రుణాలు రద్దు |

**ఇలా 85% హామీలు ఎగ్గొట్టిన జగన్‌ను ఓడించాలి**

# కష్టంలో తోడుంటాం

◆కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శ ◆ ఏలూరు జిల్లాలో 'నిజం గెలవాలి'

◆ఐదు కుటుంబాలకు పరామర్శ ◆ రూ.3 లక్షల చొప్పున ఆర్థికసాయం పత్రాలు అందజేత

ఏలూరు (చైతన్యరథం): కార్యకర్తల త్యాగాల పునాదుల మీదే తెలుగుదేశం పార్టీ నిలబడిందని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. అధికార వైసీపీ దాష్టీకాలకు ఎదురొడ్డి, ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడుతున్న కార్యకర్తల కుటుంబాలకు కష్టం వస్తే ఆదుకోవడం తమ బాధ్యత అన్నారు. వారి కన్నీరు తుడిచి, అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్ట్‌తో మనస్తాపానికి గురై, గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను ఓదార్చి, ధైర్యం చెప్పి, కుటుంబానికి రూ. 3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించేందుకు నిజం గెలవాలి పేరుతో భువనేశ్వరి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మంగళవారం భువనేశ్వరి ఏలూరు జిల్లా పోలవరం, చింతలపూడి నియోజకవర్గాల్లో పర్యటించి ఐదు కుటుంబాలను పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు.

తొలుత పోలవరం నియోజకవర్గం, కొయ్యలగూడెం మండలం, యర్రంపేట గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 11న మృతిచెందిన చంద్ర చినకన్నయ్య(60) కుటుంబాన్ని, తరువాత అదే మండలం కన్నయ్య గూడెం గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 11న మృతి చెందిన దెర్సిపం వెంకటలక్ష్మి(50) కుటుంబాన్ని, అనంతరం అదే మండలం బయ్యనగూడెం గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 15న మృతి చెందిన మార్గాని వెంకటేశ్వరరావు(63) కుటుంబాన్ని, తరువాత చింతల పూడి నియోజకవర్గం, జంగారెడ్డిగూడెం మండలం, పేరంపాడు గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 9న మృతి చెందిన భీమడోలు వెంగయ్య(65) కుటుంబాన్ని, చివరగా చింతలపూడి 10వ వార్డులో గత ఏడాది సెప్టెంబర్ 16న మృతి చెందిన నల్లజర్ల కృష్ణ (54) కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు.











## నిజం గెలవాలి నేటి (27.03.24) షెడ్యూల్

*ఉదయం 9:30* - చింతలపూడి నియోజకవర్గం, కె.కన్వెన్షన్ వద్ద పర్యటన ప్రారంభం.

*10:30* - పోలవరం నియోజకవర్గం, టి.నర్సాపురం మండలం, మక్కినవారిగూడెంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

*మధ్యాహ్నం 1:15* - తాడేపల్లిగూడెం నియోజకవర్గం, తాడేపల్లిగూడెం మండలం, కుంచనపల్లి గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

*3:00* - తాడేపల్లిగూడెం నియోజకవర్గం, పెంటపాడు మండలం, పశ్చిమ విప్పర్రు గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

*3:55* - ఉంగుటూరు నియోజకవర్గం, నిడమర్రు మండలం, నిడమర్రు గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

*సాయంత్రం 5:50* - గన్నవరం నియోజకవర్గం, బాపులపాడు మండలం, బిళ్లనపల్లి గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

*6:15* - గన్నవరం నియోజకవర్గం, బాపులపాడు మండలం, బిళ్లనపల్లి గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

*రాత్రి 7:50* - ఉండవల్లిలోని నివాసానికి భువనేశ్వరి చేరుకుంటారు.

# జనసేనకు పవన్ రూ.10 కోట్లు విరాళం

అమరావతి: జనసేనాని పవన్ కల్యాణ్ సొంత పార్టీకి భారీ విరాళం అందించారు. జనసేన పార్టీ కోసం తన సొంత డబ్బు రూ.10 కోట్లు విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు విరాళం చెక్కులను జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు సమక్షంలో పార్టీ కోశాధికారి ఏవీ రత్నంకు అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, నాడు స్వతంత్ర సంగ్రామాన్ని ముందుకు నడిపించడానికి మోతీలాల్ నెహ్రూ వంటి గొప్ప నాయకులు తమ స్వార్జితాన్ని ఉద్యమానికి విరాళంగా ఇచ్చారని ప్రస్తావించారు. ఆ రోజుల్లో తమ సొంత డబ్బు వెచ్చించిన తీరు గొప్పది అని కొనియాడారు. ఓ సదాశయం కోసం, రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దడం కోసం జనసేన పార్టీ సాగిస్తున్న రాజకీయ ప్రయాణానికి నా వంతుగా ఇప్పుడు ఎన్నికల ప్రచార ఖర్చుల నిమిత్తం రూ.10 కోట్లు అందజేస్తున్నాను. ఈ నగదు పార్టీకి ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నాను.

జనసేన పార్టీ కోసం ఓ సగటు కూలీ తన చిన్నపాటి సంపాదనలో రూ.100 పక్కనబెట్టి పార్టీ ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడుతున్నారు. ఓ బేల్దారీ మేస్త్రి రూ. లక్ష విరాళం అందించారు. దాంతోపాటే, పింఛను డబ్బులో కొంత మొత్తాన్ని పార్టీకి తమ వంతుగా పంపుతున్న సగటు మనుషులెందరో ఉన్నారు. వారంతా ఎన్నో ఆశలతో, ఆశయాలతో నిర్మించిన పార్టీ కోసం తమ వంతు సాయం అందిస్తున్నారు. అలాంటి వారి స్ఫూర్తితో నేను సినిమాల ద్వారా వచ్చిన నా కష్టార్జితాన్ని, ప్రభుత్వానికి పన్నులు కట్టిన తర్వాత నా వద్ద ఉన్న డబ్బును పార్టీ కోసం అందించడం చాలా సంతోషంగా ఉంది. ఎన్నికల వేళ ఈ డబ్బు పార్టీకి ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నానని తెలిపారు.



# ఏడాదిలో హంద్రీనీవా నీళ్లు

## కుప్పం ప్రజలకు చంద్రబాబు హామీ

- జగన్ సెట్టింగుల సీఎం
- కుప్పంకు నీళ్లిస్తున్నామంటూ డ్రామాలు
- ట్యాంకర్‌లో నీళ్లు తెచ్చి కాలువలో పోసి... బటన్ నొక్కారు
- అద్దెకు తెచ్చిన గేట్లు సాయంత్రానికే ఎత్తేశారు
- తెల్లారేసరికి ఇంకిపోయిన నీళ్లు
- జగన్ ఇచ్చిన జీవోలు, నొక్కిన బటన్లు అన్నీ డమ్మీలే
- వైసీపీ డ్రామా కంపెనీ త్వరలో మూత
- హెలికాప్టర్‌లో వస్తే చెట్లన్నీ నరికేశాడు... రోడ్ల మీద వస్తే ఇళ్లు పీకేస్తాడేమో.?
- రెస్కోను కొనసాగిస్తాం
- హంద్రీనీవా కాలువ పరిశీలించిన టీడీపీ అధినేత



కుప్పం (చైతన్యరథం): అధికారంలోకి వచ్చిన ఏడాదిలో కుప్పం నియోజకవర్గానికి హంద్రీనీవా నీళ్లు తెస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. కుప్పంలో రెస్కోను కొనసాగిస్తామన్నారు. కుప్పం నియోజకవర్గంలోని రాజుపేటవద్ద హంద్రీనీవా బ్రాంచ్ కెనాల్‌ను మంగళవారం సాయంత్రం చంద్రబాబు పరిశీలించారు. కుప్పంకు నీళ్లంటూ ఇటీవల ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి హడావుడి చేసిన ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ ట్యాంకర్‌లో నీళ్లు తెచ్చి పోసి సినిమా సెట్టింగ్ లాగా గేటు పెట్టి జగన్ బటన్ నొక్కి వెళ్లిపోయారన్నారు. బటన్ నొక్కినా నీళ్లు రాలేదు. తెచ్చిపోసిన నీళ్లు తెల్లారేసరికి ఇంకిపోయాయి. అద్దెకు తెచ్చిన గేట్లను సాయంత్రానికే అధికారులు వచ్చి ఎత్తుకెళ్లారు. ఇలాంటి సెట్టింగుల సీఎం వస్తాడని డైరెక్టర్లు, నిర్మాతలు కూడా అనుకోలేదని చంద్రబాబు ఎద్దేవా చేశారు.

### నన్ను ఓడిస్తావా..

ఇంతోటి దానికి కుప్పం భూమిపై నడిస్తే అరిగిపోతాడని రెండు హెలిప్యాడ్‌లు ఏర్పాటుచేసి తిరిగాడు. ఆర్టీసీ బస్సులు, స్కూల్ బస్సులన్నీ పెట్టి జనాన్ని తరలించారు. ఇలాంటి ఘనకార్యాలు చేసిన నువ్వు...నన్ను ఓడిస్తావా? ప్రజలు ఛీకొడతారన్న ఇంగితజ్ఞానం కూడా లేకుండా నీళ్ల తెచ్చానంటూ డ్రామాలాడారు. ఉత్తుత్తి బటన్ నొక్కి నీళ్ల వదిలారు... కనీసం మట్టి పెళ్లలు కూడా తడవలేదు. కుప్పం ప్రజలు నీతి, నిజాయితీతో ఉంటారు. వీళ్లను మోసం చేయాలని చూడటం దారుణం. ఐదేళ్లుగా నడిపిన వైసీపీ డ్రామా కంపెనీని శాశ్వతంగా మూసేయబోతున్నారని చంద్రబాబు అన్నారు.

### ప్రజాకోర్టులో శిక్షించాలి

రోడ్డు మార్గం ద్వారా పర్యటనకు మళ్లీ కుప్పం వస్తానని చెప్తున్నాడు...ఏంమొహం పెట్టుకుని వస్తావు? హెలికాప్టర్‌లో వస్తే చెట్లు నరికించేశాడు... రోడ్ల మీద వస్తే ఇళ్లు పీకేస్తాడేమో.? నిర్లక్ష్యం ఉండ వచ్చు కానీ... కక్ష కట్టి నిర్లక్ష్యం వహించడం సమంజసం కాదు. నీకు కొన్ని ఓట్లు వేసిన పాపానికి ఇలా చేయడం దుర్మార్గం. రాష్ట్రంలో జరగని అరాచకం ఏమన్నా ఉందా? రాష్ట్రంలో రికార్డులు తారుమారుచేస్తున్నారు.

పట్టాదారు పాసు పుస్తకాలు, సర్టిఫికెట్లపై సైతం జగన్ ఫోటో పెట్టుకు న్నారు. ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారు. ప్రజాకోర్టులో జగన్‌ను శిక్షించాలి. వలంటీర్లు సేకరిం చిన ప్రజల వ్యక్తిగత సమాచారం వలంటీర్లు, ఐప్యాక్ వద్ద ఉంది.. వలంటీర్ల వద్ద ఉన్న ఫోన్లు కూడా వెనక్కి తీసుకోవాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

### మొత్తం నాశనమే

కుప్పంలో మెడికల్ కాలేజీతో పాటు అన్నీ అభివృద్ధి చేశా...పులివెందులను కూడా అభివృద్ధిచేశాను. కుప్పంలో నేను తెచ్చిన ఇజ్రాయేల్ టెక్నాలజీ గతం లోనూ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు కక్షగట్టి నిలిపిపేశారు. ఇప్పుడు జగన్ వచ్చాక మొత్తం నాశనం చేశాడు. సంపదను కొల్లగొట్టారు. గుండిశెట్టిపల్లెలో బసవేశ్వరస్వామి మాన్యం భూమిని కొట్టేయాలని చూస్తున్నారని చంద్రబాబు దుయ్యబట్టారు.

### అన్నీ సరిచేస్తాం

జె.బ్రాండ్స్ మద్యం గురించి చెప్పినప్పుడు, కాదని నిరూపించకుండా మాపై దాడులకు దిగారు. గంజాయి వచ్చిందని చెప్తే మా కార్యాలయంపై దాడి చేశారు. విశాఖలో అంతపెద్ద మొత్తంలో డ్రగ్స్ పట్టుబడితే జగన్ కనీసం స్పందించలేదు. అంతర్జాతీయ నేర సామ్రాజ్యంలో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ప్రముఖుడు. వారు తప్పులు చేసి ఎదుటివారిని నిందిస్తున్నారు. ప్రజలు తిరగబడనంతవరకూ వీళ్ల అరాచకాలు చేస్తూనే ఉంటారు. రాష్ట్ర బ్రాండ్ ను దెబ్బతీశారు. జగన్ కు ఓటేస్తే ఎవరి కుటుంబానికి వారు అన్యాయం చేసినట్లే. జగన్ ఇచ్చిన జీవోలు, నొక్కిన బటన్లు అన్నీ డమ్మీలే. ఇంత విధ్వంసాన్ని నా జీవితంలో చూడలేదు.. అన్నీ సరిచేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.









చైతన్యరథం



# రాష్ట్రం నిలవాలంటే కూటమి గెలవాలి

- వైసీపీ దిగిపోతేనే ప్రజలు సుఖంగా ఉంటారు
- టీడీపీ అధినేత చంద్రబాబు ఉద్ఘాటన
- పార్టీలో చేరిన కుప్పం వైసీపీ నేతలు
- కండువా కప్పి ఆహ్వానించిన టీడీపీ అధినేత

కుప్పం (చైతన్యరథం): చంద్రబాబునాయుడు సమక్షంలో నియోజకవర్గానికి చెందిన వైసీపీ నేతలు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. శాంతిపురం, రామకుప్పం, కుప్పం మండలాల నుండి పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. కుప్పంలోని కేవీఆర్ కల్యాణ మండపంలో మంగళవారం వీరంతా టీడీపీలో చేరగా కండువా కప్పి చంద్రబాబు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి గెలిస్తేనే రాష్ట్రం నిలుస్తుంది. వైసీపీకి ఓటు వేస్తే ఏమవుతుందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. వైసీపీ దిగిపోతేనే ప్రజల సుఖంగా ఉంటారు. వైసీపీ ఓడిపోవడం ఖాయం. మీ అభివృద్ధి, సంక్షేమాన్ని రాజకీయాలే నిర్ణయి స్తాయి...దానికి తగ్గ నాయకులను ఎన్నుకుంటేనే భవిష్యత్తు ఉంటుంది. ఒక్క ఛాన్స్‌తో జగన్ ప్రజలకు మరణ శాసనం రాశారన్నారు. టీడీపీలో చేరిన వారిలో పీఈఎస్ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ ఆశాలత, రిటైర్డ్ సీఐ రాజేంద్ర, శాంతిపురం నాయకులు ప్రకాష్ స్వామి, జరుగు ఎంపీటీసీ అభ్యర్థి జనార్ధన్, హేమాద్రి, కొత్తపేట వాసు, కొత్తపేట నాగరాజు, డా.సోహైల్, సవిత, మానవ హక్కుల సంఘం నాయకులు జలపతి, భాస్కర్, దుబాయ్‌గౌడ్, తదితరులు ఉన్నారు.










# ఘనంగా అచ్చెన్న జన్మదిన వేడుకలు

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలను టీడీపీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకల్లో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎంఎ షరీఫ్, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, టీడీపీ నేతలు గురుమూర్తి, ఎస్.పి.సాహెబ్, హషన్ బాషా, నిమ్మనపూడి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం టీడీపీ కేంద్ర కార్యాలయ హౌస్ కీపింగ్ మహిళా సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు.













## రెండు నెలలు ఓపికపడితే..

# మన ప్రభుత్వం వస్తుంది

### కుప్పంలో ఇంటింటి ప్రచారంలో చంద్రబాబు - సూపర్-6 పథకాలపై మహిళలకు వివరించిన టీడీపీ అధినేత





కుప్పం (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు కుప్పం పర్యటనలో భాగంగా రెండోరోజు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి నుండి వినతులు స్వీకరించారు. కుప్పంలోని బాబు నగర్ లో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీపై ఇంటింటి ప్రచారంలో భాగంగా టీడీపీ ప్రభుత్వం వచ్చాక అమలు చేయబోయే సూపర్-6 పథకాలను గురించి మహిళలకు చంద్రబాబు వివరించారు. ఈ ప్రభుత్వంలో తాము పడుతున్న ఇబ్బందుల గురించి చంద్రబాబు వద్ద మహిళలు ఏకరువుపెట్టారు. ధరల పెరుగుదలతో పలు కష్టాలు పడుతున్నామన్నారు. టీడీపీకి అనుకూలమన్న అక్కసుతో తమ పెన్షన్లు తొలగించారని కొందరు వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ...తమ ప్రభుత్వం వచ్చే అన్ని సమస్యలకు పరిష్కారం ఉంటుందని, రెండు నెలలు ఓపిక పట్టాలని సూచించారు. అనంతరం అర్హులందరికీ ఈ ప్రభుత్వం నిలిపివేసిన సంక్షేమ పథకాలను తిరిగి అందిస్తామని భరోసా ఇచ్చారు.















# కోడ్ ఉల్లంఘిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

## సీఈఓకి టీడీపీ నేత వర్ల రామయ్య ఫిర్యాదు



- జగన్‌రెడ్డి అక్రమాలు, అవినీతిని ఇక సహించేది లేదు
- ఎన్ని ఫిర్యాదులైనా చేస్తూనే ఉంటాం

[illegible]

**పట్టాల భార్గవ్ ఫేక్ ప్రచారంపై..**

[illegible]

**సీఎస్‌పై ఫిర్యాదు**

[illegible]

**కారంపూడి సీఐ బెదిరింపులు**

[illegible]

**సానుకూలంగా స్పందించిన సీఈఓ**

[illegible]

# వెంకన్న ఆస్తుల భారీ దోపిడీ

- భూమన,ధర్మారెడ్డి కనుసన్నల్లో భారీ అక్రమాలు
- కొత్త ఛైర్మన్ వచ్చిన మూడు నెలల్లోనే రూ.1300 కోట్ల కాంట్రాక్టులు
- పనుల వివరాలు వెల్లడించని వైనం
- ఎన్నికల కోడ్ వచ్చాక కూడా విచ్చలవిడిగా మంజూరు
- ధ్వజమెత్తిన టీడీపీ నేత విజయకుమార్

[illegible]



**మూడు నెలల్లో రూ.1300 కోట్ల కాంట్రాక్టులు**

[illegible]

**కరుణాకర్‌రెడ్డి కుమారుడి గెలుపుకోసం టీటీడీలో అక్రమాలు**

[illegible]

**ఎన్నికలయ్యేంతవరకు ఛైర్మన్‌ను పక్కన పెట్టాలి**

[illegible]

# టీడీపీలో బీసీలకే పెద్దపీట

- హిందూపురం పార్లమెంటు అధ్యక్షుడిగా నా నియామకమే అందుకు నిదర్శనం
- చంద్రబాబు, అచ్చెన్న, లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన వెంకటరాముడు

[illegible]

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### పాపం! శాపం!!

[illegible]

## మాటకు మాట

**నరేంద్ర మోడీతో జగన్‌రెడ్డి... కేంద్రం, రాష్ట్రం అన్న సంబంధమే: సజ్జల రామకృష్ణారెడ్డి**





[illegible]

# విజ్ఞతే.. రాష్ట్ర భవిష్యత్!

దే[illegible]

[illegible]

-సీతకొండ ప్రసాద్

## జగన్ వైఫల్యాలకు..
# తన ఐదేళ్ల అసమర్థ పాలనే అద్దం

**మండిపడ్డ మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్ వైఫల్యాలకు తన ఐదేళ్ల అసమర్థ పాలనే అద్దమని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవా చేశారు. అధికారంలో ఉండి ప్రజల బాగోగులు చూడడం, ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమంటే అబద్ధాలు చెప్పినంత సులువు, హత్యా రాజకీయాలు చేసినంత అషామాషీ కాదని జగన్ ఇకనైనా గమనిస్తే మేలని ఆయన హితవు పలికారు.

99శాతం హామీలు అమలు చేశానని తప్పుడు ప్రచారం చేసుకుంటున్న జగన్ నిజానికి ఇచ్చిన హామీల్లో 85శాతం ఎగ్గొట్టిన ఘనుడు అని ఆయన చురకలు వేశారు. ఎన్నికల సన్నాహాల్లో భాగంగా తెదేపా అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు ప్రత్తిపాటి. దానిలో భాగంగా మంగళవారం చిలకలూరిపేట 6, 38 డివిజన్లలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఇంటింటికీ వెళుతూ టీడీపీ అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం సూపర్ సిక్స్ మేనిఫెస్టో రూపొందించిందని వివరించారు. ఆ సందర్భంగానే జగన్ మాట ఇచ్చి, అమలు మరిచిన హామీల గురించి కూడా ఆయన చర్చించారు. వైసీపీ పాలనలో ధరల పెంపు, పథకాల కోత, మహిళలు, వెనుకబడిన వర్గాలపై దాడులతో రాష్ట్రం పరిస్థితి దారుణంగా మారిందన్నారు. కష్టాలు తీరి, రాష్ట్రం అభివృద్ధి బాట పట్టాలంటే కూటమినే గెలిపించాలని కోరారు. అనంతరం తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్తిపాటి పుల్లారావు సమీక్ష నిర్వహించారు.

## టీడీపీలో చేరిన సంఘ సేవకురాలు దగుమాటి అనంత లక్ష్మి

**- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కావ్య...!**



కావలి చైతన్యరథం : కావలి పట్టణం 10వ వార్డు నుండి కీలక వైసీపీ మహిళా నేత, సంఘ సేవకురాలు దగుమాటి అనంత లక్ష్మి మంగళవారం తెలుగుదేశం పార్టీలో చేరారు.కావలి టీడీపీ కార్యాలయంలో కావలి టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు అధ్యక్షతన 10వ వార్డు నాయకులు వల్లేరి వెంకట కిరణ్ కుమార్, మొలతాటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా అనంత లక్ష్మీ మాట్లాడుతూ వైసీపీతో అభివృద్ధి ఉంటాదని భావించామని, ఎలాంటి అభివృద్ధి లేదని తెలిపారు. రెండు సార్లు గెలిచిన ఎమ్మెల్యే కూడా ఎలాంటి అభివృద్ధి కావలికి చేసింది లేదని అన్నారు.కనీసం వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేసుకోలేని దౌర్భాగ్యం ఉందని తెలిపారు.ఎమ్మెల్యేను కనీసం కలిసే పరిస్థితి కూడా ఉండదని, ఆయనను కలవాలంటే ఎవరెవరో అనుమతి తీసుకువాలని, అప్పటికీ కలుస్తామన్న నమ్మకం కూడా ఉండదని అనంతలక్ష్మీ కావలి ఎమ్మెల్యేపై మండిపడ్డారు.

## వలివేరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నక్క అఖిలేష్



వేమూరు చైతన్యరథం: చుండూరు మండలం వలివేరు గ్రామంలోని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు తనయుడు నక్క అఖిలేష్ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఆయన గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందరికీ అందజేస్తూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నీ బలపరిచి సైకిల్ గుర్తుపై ఓటు వేసి నక్క ఆనంద్ బాబుని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు తమ్మ శివారెడ్డి టీఎన్ఎస్ఎఫ్ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు మొవ్వ శరత్చంద్ర చందూరు మండల అధ్యక్షులు వలివేటి పవన్ మండల గ్రామ టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేమిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో టీడీపీలో చేరికలు





నెల్లూరు చైతన్యరథం: కోవూరు నియోజకవర్గం, రేబాల పంచాయతీలో వైసీపీకి చెందిన ముఖ్య నాయకులు ఏటూరు శివరామ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 100 మంది నాయకులు టీడీపీలో చేరారు. మంగళవారం రేబాల వెళ్లిన రాజ్యసభ సభ్యులు, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ-జనసేన-బీజేపీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రేబాల, నాగమాంబాపురం గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ.. స్థానిక నాయకులందరూ ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీలో గ్రామాలకు గ్రామాలే చేరుతున్నాయని, వచ్చే ఎన్నికల్లో విజయం ఖాయమన్నారు. భవిష్యత్తులోనూ ఇంకా చేరికలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. అన్ని వర్గాల సమన్వయంతో మంచి కార్యక్రమం నిర్వహించినందుకు ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు కలిసి ఇదే విధంగా ముందుకు సాగడం చాలా శుభపరిణామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సూరా శ్రీనివాసులురెడ్డి, బత్తల హరికృష్ణ, పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, ఎంపీ శేషయ్య, మాజీ ఎంపీటీసీ సుధాకర్, బుచ్చి కార్పొరేటర్ కల్యాణ్, పురుషోత్తం, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ముస్లిం, మైనార్టీ నాయకుల ప్రత్యేక ప్రార్థనలు

నెల్లూరు చైతన్యరథం: వేమిరెడ్డి దంపతులకు మద్దతుగా రాష్ట్ర ముస్లిం మైనార్టీ ప్రెసిడెంట్ సయ్యద్ సమీ హుసేన్ ఆధ్వర్యంలో కోవూరుకు చెందిన దాదాపు 500 ముస్లిం, మైనార్టీ నాయకులు, మహిళలు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వి.పి.ఆర్ నివాసానికి చేరుకున్న వారు.. వేమిరెడ్డి దంపతుల గెలుపు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ ప్రెసిడెంట్ సమీ మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యేగా ప్రశాంతి రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు.

# టీడీపీతోనే యువతకు బంగారు భవిష్యత్తు

**- టీడీపీ యువనేత పులివర్తి వినీల్**



చంద్రగిరి చైతన్యరథం: తెలుగుదేశం పార్టీతోనే యువతకు బంగారు భవిష్యత్తు లభిస్తుందని, నా తండ్రి పులివర్తి నాని చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తారని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. మంగళవారం మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి మండలం, దోర్నకంబాల పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు ఆధ్వర్యంలో జనసేన, టీడీపీ, బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి వినీల్ ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు.

టీడీపీతో యువత భవిష్యత్తు ముడిపడి ఉందని, ఐటీ సెక్టార్‌తో పాటు వేల కంపెనీలు రాష్ట్రానికి తెచ్చి లక్షల ఉద్యోగాలు రూపకల్పన చేసి యువకుల జీవితాల్లో చంద్రబాబు నాయుడు వెలుగులు నింపారని గుర్తు చేశారు. ప్రత్యక్షంగా పరోక్షంగా 10వేల ఉద్యోగాలు నా తండ్రి పులివర్తి నాని కల్పిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ ఉన్నత చదువులు చదివిన యువత జీవితాలను సర్వనాశనం చేశారని ఆరోపించారు. ప్రతి ఏదాది జాబ్ క్యాలెండర్ ఇస్తానని మోసం చేశారని, ప్రైవేటు, ప్రభుత్వ సెక్టార్లలో ఎలాంటి ఉద్యోగాలు ఇవ్వకుండా యువత జీవితాలను అంధకారం చేశారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రి, నా తండ్రి పులివర్తి నానిని ఎమ్మెల్యేగా చేసి సంక్షేమం, సంపూర్ణ అభివృద్ధితో రాష్ట్రాన్ని తీర్చిదిద్దుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సనాతనధర్మంపై వైసీపీ నేతల దాడి

**కాకినాడ శివాలయం అర్చకునిపై వైసీపీ నేతల దాడిని ఖండించిన టీడీపీ - బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్**



కాకినాడ (చైతన్యరథం): జగన్‌రెడ్డి పాలనలో హిందూ దేవాలయాలు, అర్చకులపై వరుస దాడులు చోటుచేసుకుంటున్నాయని, ఇన్నాళ్లు దేవాలయాలు, దేవుళ్ల విగ్రహాలపై దాడులు జరిగితే... ఇప్పుడు ఏకంగా గుడిలో అర్చకులపై దాడి చేసే పరిస్థితికి వైసీపీ నాయకులు వచ్చారని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో సతానధర్మంపై దాడి జరుగు తోందని, తాజాగా శివాలయం అర్చకుడిపై జరిగిన దాడినపై ఎండోమెంట్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం టీడీపీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికారసమితి కన్వీనర్ బుచ్చిరాం ప్రసాద్‌తో కలిసి అర్చకుడిని పరామర్శిం చారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ... జగన్ రెడ్డి పాలనలో హిందూ దేవాలయాలు, అర్చకులపై వరుస దాడులు పెరిగాయని, యథా నాయకుడు-తథా క్యాడర్ అన్న చందంగా వైసీపీ నేతలు అధికార మదంతో విర్రవీగుతున్నారని మండిపడ్డారు. నిత్యం వేదాలు పఠిస్తూ భగవంతుని సేవలో తరించే అర్చకులపై దాడి చేయడం వారిని బెదిరింపులకు గురిచేయడం రాక్షసత్వమే అవుతుందిని, భగవంతుని సన్నిధిలో అందరూ ఒక్కటే అనే ఇంగిత జ్ఞానం కూడా వైసీపీ నేతలకు లేకపోవడం బాధాకర మన్నారు. హిందూ ఆలయాలు ఆస్తులపై పూర్తి ఆదిపత్యం చెలాయించే క్రమంలోనే వైసీపీ ప్రభుత్వం దారుణాలకు ఒడిగడు తోందని నిప్పులు చెరిగారు.

**అర్చకునిపై దాడికి పాల్పడిన వైసీపీ నేతపై చర్యలు తీసుకోవాలి: బుచ్చిరామ్ ప్రసాద్**

తాను తెచ్చిన పాలు శివలింగంపై సరిగా పోయలేదని అర్చకుడిపై వైసీపీ నేత చంద్రరావు దాడి చేయడం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరామ్ ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్చకుడిని కాలితో తన్నడమే కాకుండా... పచ్చి బూతులు తిడుతూ విరుచుకుపడటం బాధాకరమన్నారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో హిందూ దేవాలయాలను అభివృద్ధికి నోచుకోగా దేవాలయాల ఆస్తులు ఆనియాక్రాంతమయ్యాయని, వైసీపీ ప్రభుత్వ పాలనలో దేవాలయాలు దేవాలయాల ఆస్తులు కబ్జాకు గురవడమే కాకుండా దేవాలయాలను కూడా తమ ఆధీనంలో పెట్టుకొని దాదులకు బరి తెగించి కాళ్లతో తన్నడం, కొట్టడం, బూతులు తిట్టడం వంటి అపచారాలకు పాల్పడుతున్నారని, వైసీపీ పాలనలో హిందూ దేవాలయాలపై అర్చకులపై దాడులు నిత్యకృత్యమయ్యాయిని, స్వయంగా బాధిత అర్చకులు ఫిర్యాదు చేసినా ఈ ఐదేళ్లలో ఒక్కరిపైనా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని, కొన్ని ఆలయాల్లోనైతే కారణం లేకుండానే అర్చకులపై వైసీపీ నేతలు దాడులకు దిగిన ఘటనలున్నాయిని, దాడులకు పాల్పడిన వారిపై ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు తీసుకున్న దాకులాలు లేవని, అర్చకునిపై దాడికి పాల్పడ్డ వైసీపీ నేతపై చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, బ్రాహ్మణ విభాగం జిల్లా అధ్యక్షులు హెూతా రవి, తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, పంతాడి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం ఉత్తుత్తి డ్యాం చూసి ఫక్కున నవ్వుతున్న జనం

- సినిమా సెట్టింగ్ వేసి డ్యాం పేరుతో జగన్ రెడ్డి హడావిడి
- అర్చకులపై దాడి, బెదిరింపులు రాక్షసత్వమే
- మండిపడ్డ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



మైలవరం (చైతన్యరథం): కృష్ణాజలాలను కుప్పంకు తీసుకు వెళ్లేందుకు రూ.560 కోట్లు మంజూరు చేసి రూ.460 కోట్లు పనులు టీడీపీ హయాంలోనే పూర్తి చేస్తే... మిగిలిన పనులను చేపట్టడానికి జగన్మోహన్ రెడ్డికి ఎందుకు ఐదేళ్లు పట్టిందని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రశ్నించారు. సినిమా సెట్టింగులు పెట్టి నీళ్లు వదిలాను అని డ్రామాలాడి ఓట్లు దండుకోవాలన్న జగన్ ప్రయత్నాన్ని చూసి జనం ఫక్కున నవ్వుకుంటున్నారని అన్నారు. గేట్లను అద్దెకు తెచ్చి.. ఓపెనింగ్ అయిపోగానే లారీల్లో లోడ్ చేసి తీసుకెళ్లారంటే... రాష్ట్రం ఎంతటి దౌర్భాగ్యమైన స్థితిలో ఉందో అర్థం చేసుకోవాలన్నారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కుప్పం భూభాగంలో నడవడానికి ఇష్టపడని ముఖ్యమంత్రికి ఎందుకు ఓట్లు వేయాలి అని ప్రశ్నించారు. 110 చెరువులు ఉంటే వాటన్నింటినీ బీడుపెట్టారని ఈ ఏడాది ఏ ప్రాంతానికి నీళ్లు ఇచ్చావు? శ్రీశైలం డ్యాములో నీళ్లు ఉన్నా ఎందుకు ఇవ్వలేకపోయారో సమాధానం చెప్పాలని నిలదీశారు. పక్క రాష్ట్రంతో లాలూచీ పడి రాయలసీమకు వచ్చే నీళ్లను కూడా తాకట్టుపెట్టారని, బస్సు యాత్రలో ఆ ప్రాంతానికి వెళ్తున్న జగన్ రెడ్డి వీటన్నింటికీ సమాధానం చెప్పి వెళ్లాలి అని డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి కారణంగా రాబోయే మూడు నెలల్లో వేసవిలో చాలా గడ్డు పరిస్థితులు రాబోతున్నాయని గ్రామాల్లో నీటిమట్టాలు పడిపోయి సాగునీరు, త్రాగునీరు గురించి పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. దేవాలయాలపై, అర్చకులపై దాడి వైసీపీ అరాచకానికి పరాకాష్టకు చేరిందని వైసీపీ నాయకులు అధికార మదంతో విర్రవీగుతున్నారు. కాకినాడ శివాలయంలో అర్చకుడిని కాలితో తన్నారంటే వాళ్ళ గుండాయిజం ఏవిధంగా ఉందో అర్థం అవుతుంది. దేవాలయాలు.. దైవంపై దాడి జగన్ రెడ్డి పాలనకు నిదర్శనం ఈ దుర్మార్గలన్నింటినీ తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ఈ సంఘటనలు పునరావృతం కాకుండా ఎన్నికల కమీషన్ చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.

## రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి

- గురజాలలో యరపతినేని శ్రీనివాసరావు పిలుపు

గురజాల (చైతన్యరథం): రాష్ట్రాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణంలోని 22వ వార్డు (గాంధీనగర్) నందు శంఖారావం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి మినీ మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రతిపేదవాడికి "బాబు సూపర్ 6" లోని వాగ్దానాలను ఎటువంటి వివక్ష లేకుండా, నిబంధనలు విధించకుండా అమలు చేయడంతో పాటు మన రాష్ట్ర అభివృద్ధికి పాటుపడడానికి చంద్రబాబునాయుడు కృషి చేస్తారని అన్నారు. వైసీపీ పాలనతో రాష్ట్రం సర్వనాశనమైందన్నారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు.



## 85 శాతం హామీలను తుంగలో తొక్కిన జగన్ సర్కార్



- 8 లక్షల కోట్లు దోచుకున్న జగన్ ముఠా
- దోపిడీ దారులను ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సంసిద్ధులు కావాలి
- ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు

కొత్తపేట (చైతన్యరథం): హామీలను అడ్డుపెట్టుకుని అధికారం చేపట్టిన జగన్ సర్కార్ అయిదేళ్లు పూర్తికావస్తున్నా వాటిపై దృష్టి సారించక 85 శాతం హామీలను తుంగలో తొక్కారని కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం,జనసేన,భాజపా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేటలోని బండారు బులిసత్యం,చంద్రవతి కాపు కళ్యాణ మండపంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో సత్యానందరావు మాట్లాడుతూ మద్య నిషేధం చేసి ఓట్లు అడుగుతానన్న జగన్ ఆ హామీని ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలని ప్రశించారు.కరెంటు చార్జీలు తగ్గిస్తామని ఇచ్చిన హామీ అటుంచితే 9 సార్లు చార్జీలు పెంచి ప్రజలకు షాక్ కొట్టేలా చేశారని అన్నారు. 2.30 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేయడమే కాకుండా మెగా డీఎస్సీ అని దాన్ని దగా డీఎస్సీ గా మార్చారని దుయ్యబట్టారు.ఇసుక విధానాన్ని మారుస్తామని చెప్పి ఇసుకను అక్రమంగా దోచుకున్నారని ఆరోపించారు.25 లక్షల ఇళ్ల నిర్మాణం చేస్తామని మాట ఇచ్చి మడమ తిప్పారని తెలిపారు.ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి వారికి సమయానికి జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు.అన్ని రకాలుగా దోపిడీ చేసి 8 లక్షల రూపాయలను జగన్ ముఠా దోచుకున్నారని ఆరోపించారు.ఇలా అన్ని వర్గాల వారిని మోసం చేసిన జగన్ ప్రభుతాన్ని ఇంటికి పంపేందుకు ప్రజలంతా సంసిద్ధులు కావాలని సత్యానందరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,ముదునూరి వెంకటరాజు,కరుటూరి నరసింహారావు,కుదపా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరులో మొహమ్మద్ నసీర్ పర్యటన



గుంటూరు (చైతన్యరథం): టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని మొహమ్మద్ నసీర్ ప్రజలకు పిలుపునిచ్చారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నియోజక వర్గంలోని 54వ డివిజన్ నాగరాజు కాలనీ ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు వివక్ష లేని సంక్షేమం అందాలంటే అది ఒక్క టీడీపీతోనే సాధ్యమని, దోపిడే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పాలనను ఈ రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మహిళల కోసం ప్రత్యకంగా 4 సంక్షేమ పథకాలను తీసుకొచ్చామని అవ్వ, తాతలకు రూ.4,000 పింఛన్ అందజేస్తామని, యువత భవిష్యత్తు కోసం, రాజధాని కోసం ప్రతి ఒక్కరూ ఉమ్మడి పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

# డ్రగ్స్ వ్యవహారంలో జగన్ హస్తం

- మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి ఆగ్రహం



విశాఖపట్నం (చైతన్యరథం) : విశాఖలో ఎప్పటి నుంచో డ్రగ్స్ మాఫియా జరుగుతుందని, రాష్ట్రంలో ఎక్కడ గంజాయి, డ్రగ్స్ పట్టుబడిన వాటి మూలాలు విశాఖలో బయటపడటం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి వ్యాఖ్యానించారు. విశాఖలో ఈనెల పెద్ద ఎత్తున డ్రగ్స్ పట్టుబడితే సీబీఐ విచారణ చేయడానికి అవకాశం లేకుండా రాష్ట్ర అధికారులు ఎందుకు అడ్డుకున్నారో చెప్పాలన్నారు. విశాఖలో పట్టుబడిన డ్రగ్స్ కేసులో సీబీఐ విచారణ చేస్తుంటే స్థానిక పోలీసులు అడ్డుకున్నారు. డ్రగ్స్ మాఫియా తతంగాన్ని అధికార పార్టీ నాయకులు మాయచేయలని ప్రయత్నాలు చేశారు. విశాఖ డ్రగ్స్ వ్యవహారంలో జగన్ హస్తం ఉంది. సంధ్య ఆక్వా సంస్థ ప్రతినిధి కునం పూర్ణచంద్రరావుకు వైసీపీతో సంబంధాలు ఉన్నాయి. విశాఖ డ్రగ్స్ వ్యవహారంలో కాకినాడ ఎమ్మెల్యే చంద్రశేఖర్ ప్రమేయం ఉందని తెలుస్తోంది. విశాఖలోని అనేక కళాశాలలలో విచ్చలవిడిగా డ్రగ్స్ దొరుకుతున్నాయి. మత్తుపదార్థాలలో ఆంధ్రప్రదేశ్ ను జగన్ నెంబర్ వన్ స్థానానికి తీసుకువెళ్లారు. యువత, విద్యార్థులు మత్తుపదార్థాలు బానిసలై భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారు. విశాఖను వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసింది... మరోసారి జగన్‌కు అవకాశం ఇస్తే విశాఖ మరింత నాశనం అవుతుంది. రానున్న ఎన్నికల్లో పొరపాటున జగన్ కు ఓటు వేస్తే జీవితాలను నాశనం చేసుకుంట్లే. ఎన్నికల కోడ్ అమలు లో ఉన్న ప్రభుత్వ అధికారులు వైసీపీ పార్టీ నాయకులకు సపోర్ట్ చేస్తున్నారు. అధికార దుర్వినియోగనికి పాల్పడుతున్న ప్రభుత్వ అధికారులపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అల్లా ఆశీసులు అందరిపై ఉండాలి

- అధికారంలోకి వస్తాం... ముస్లింలకు అండగా ఉంటాం
- 'ఇఫ్తార్' విందులో టీడీపీ... బీజేపీ నాయకులు

రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఆ అల్లా ఆశీసులు అందరిపై ఉండాలని తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ నాయకులు అన్నారు. స్థానిక తాడితోటలోని మసీదులో అల్ సమి గ్రూప్ అధినేత అబ్దుల్లా, మైనారిటీ నాయకులు రఫీక్ రాజా తదితరుల ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా మంగళవారం రాత్రి ఇఫ్తార్ విందు జరిగింది. ఈ కార్యక్రమానికి రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ - జనసేన - బీజేపీ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, నగర టీడీపీ అధ్యక్షులు రెడ్డి మణీశ్వరరావు, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, నగర టీడీపీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఖాన్ భాషా, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కురగంటి సతీష్ తదితరులు హాజరై రంజాన్ మాసం సందర్భంగా అక్కడ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన్లో పాల్గొన్నారు. అనంతరం ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... రంజాన్ మాసంలో ఎంతో భక్తి శ్రద్ధలతో, అత్యంత కఠోరమైన ఉపవాసాన్ని కొనసాగిస్తూ భగవంతుని సేవలో ఉండటం అల్లా గొప్ప శక్తి వల్లే సాధ్యమవుతోందన్నారు. రంజాన్ మాసంలో చూపే త్యాగం, సహనం, దానం, ప్రేమ లోక కల్యాణానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. నెల రోజుల పాటు నమాజు, కఠోర ఉపవాసం వల్ల మరింత శక్తి, నిగ్రహం ఏర్పడుతుందన్నారు. మానవాళి సుఖ సంతోషాలతో ఉండాలని రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు చేసే పవిత్ర కార్యక్రమం అందరికీ ఆదర్శమన్నారు. టీడీపీ హయాంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు రంజాన్ తోఫా ఇవ్వడం జరిగేదని, దానిని జగన్ నిలిపివేయడం అన్యాయమన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత రంజాన్ తోఫాను పున ప్రారంభిస్తామన్నారు. అలాగే నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న మసీదులు, షాదీ ఖానాల అభివృద్ధికి తీసుకువచ్చిన నిధులు పాలకుల నిర్వాకం కారణంగా వెనక్కి వెళ్లిపోయాయని, తాము అధికారంలోకి వచ్చిన తరువాత ఆ నిధులను మళ్లీ రప్పించి అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.



# అక్రమ డబ్బు తరలించడానికి జగన్ బస్సు యాత్ర

- లోకేష్ వాహనాన్ని తనిఖీ చేసినట్లే... జగన్మోహన్ రెడ్డి వాహనాన్ని తనిఖీ చేయాలి
- డిమాండ్ చేసిన టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్



[illegible]

## చేరుకులపాడు నుండి వైసీపీ 15 కుటుంబాలు టీడీపీలో చేరిక

- పార్టీ కండువాతో ఆహ్వానించిన శ్యామ్ బాబు

[illegible]



## సాగునీరు అందిస్తే.... అంతర్జాతీయ స్థాయి పంటలు పండిస్తారు



- రోడ్ షోలో అమిలినేని హామీ

[illegible]



[illegible]

# చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనదే ! : పార్థసారథి

- పార్థసారథి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో సమీక్షా సమావేశం



[illegible]

# బూత్ స్థాయి నాయకులే పార్టీకి వారధులు

- అధైర్య పడకండి, అందరికీ అండగా ఉంటా
- బూత్ స్థాయి నాయకులతో ఉదయగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్



[illegible]

## సంక్షేమ పథకాలు ఆగవు... తప్పుడు ప్రచారాలు నమ్మొద్దన్న ఢిల్లీ సర్కార్




[illegible]

# బీజేపీ ఆరో జాబితా విడుదల



[illegible]

## బీజేపీ మొండి చేయి...వరుణ్ గాంధీకి కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం



[illegible]

## పారదర్శక న్యాయప్రక్రియకు అవకాశమివ్వండి

- కేజ్రీవాల్ అరెస్ట్‌పై స్పందించిన అమెరికా



[illegible]

## పంజాబ్‌లో కాంగ్రెస్ పార్టీకి షాక్...

- బీజేపీలో చేరిన కీలక నేత



[illegible]

## దంచి కొడుతున్న ఎండలు...
# ఓటర్లకు ఎన్నికల సంఘం సూచనలు



[illegible]